నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం
31 ఆగస్టు 2024
తెలంగాణ ప్రాంతీయం




# గాజులరామారం వైన్స్ వద్ద కాల్పుల కలకలం

- కారకులు అరెస్ట్
- తుపాకీ, 87 రౌండ్ స్వాధీనం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (నినాదం న్యూస్)**
జీడిమెట్ల పోలిస్ స్టేషన్ పరిధి గాజుల రామారంలో జరిగిన కాల్పుల ఘటనలోని నిందితులను పట్టుకొని తుపాకి 87 రౌండ్ల బుల్లెట్స్ స్వాధీనం చేసుకున్నట్లు బాలనగర్ డిసిపి కోటిరెడ్డి వివరాలను వెల్లడించారు. విలేకరుల సమావేశంలో డిసిపి మాట్లాడుతూ ఈ నెల 27న అర్ధరాత్రి గాజులరామారం ఎల్ ఎన్ బార్ సమీపంలో జరిగిన గొడవలో కాల్పులు జరిపిన ముఖ్య నిందుతుడు నరేష్ తో పాటు మరో 14 మంది(మొత్తం 15మంది) నిందితులను పట్టుకున్నామని, వారి వద్ద నుండి ఒక ఇల్లీగల్ దేశీయ తుపాకీ,87 రౌండ్ల బుల్లెట్లు ,3కార్లు,ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. నరేష్ అనే వ్యక్తిపై దుండిగల్ పోలీస్ స్టేషన్ లో 4,సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌లో 1 కేసులు ఉన్నట్లు డిసిపి పేర్కొన్నారు. నిందుతుడు నరేష్ పలు ల్యాండ్ సెటిల్మెంట్ ల లో నిందితుడనీ సెటిల్మెంట్లలో ముఖ్య సూత్ర దారిగా ఉండి,భయభ్రాంతులకు గురి చేశాడని మరి కొందరు బాదితులు




పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. గాజులరామారం ఎల్ ఎన్ బార్ వద్ద జరిగిన కాల్పుల ఘటనలో 2రౌండ్లు కాల్పులు జరిపారని,అతనికి సహకరించిన వారిని కూడా అదుపులోకి తీసుకుని విచారించగా నెల రోజుల క్రితం బీహార్ నుండి దొంగతనంగా తుపాకీ తో పాటు 100బుల్లెట్లు కొనుగోలు చేశారని తెలిపారు. ఇతని పై రౌడి షీట్‌తో పాటు,వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని,రిమాండ్ కు తరలించినట్లు పిసిపి కోటిరెడ్డి వివరించారు.

# శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం

**అల్వాల్, ఆగస్టు 30(నినాదం న్యూస్)**
శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించుకున్నారు. అల్వాల్ శ్రీ సత్య సాయి సేవా సమితి మహిళా ఇంచార్జి ఆధ్వర్యములో నిర్వహించడం నిర్వహించారు. ఈ వ్రతం శ్రీమతి జోగేశ్వరి దేవి గ ప్రాధాన్యం వహిస్తూ శాస్త్రోక్తంగా అందరితో భక్తి శ్రద్దలతో చేయించారు. ఈ వ్రతములో శ్రీమతి నమ్రత ఈశ్వర్ రావు, శ్రీమతి సూర్య కుమారి ,శ్రీమతి రమాదేవి , ఈశ్వరి , పద్మ , రాణి , లక్ష్మి పాల్గొన్నారు.



# దేశాభివృద్ధికి పాఠ్య ప్రణాళిక ప్రాతిపదిక

## ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి

**మహేశ్వరం, ఆగస్టు 30 (నినాదం న్యూస్)**
పాఠ్య ప్రణాళిక పైనే దేశాభివృద్ధి ఆధారపడి వుంటుందని, ఉపాధి కేంద్రకమైన పాఠ్య ప్రణాళికను సామాజిక శాస్త్రాల్లో ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకులకు నిర్వహిస్తున్న 6 రోజుల ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పారంభసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచమంతా వేగంగా మారుతున్నపుడు విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలకు అనుగుణంగా మన పాఠ్యప్రణాళికలు మార్చుకోవాలని, అందుకే తెలంగాణ రాష్ట్రంలో అనేక కొత్త డిగ్రీ కోర్సులను పరిచయం చేశామని, అదే తరహాలో ఈ సంవత్సరం బిఎ పబ్లిక్ పాలసీ గవర్నెన్స్ అనే డిగ్రీని కొన్ని ప్రభుత్వ కాలేజీలలో ప్రవేశపెట్టామని అన్నారు. ఈ కోర్సుకు సంబంధించిన సిలబస్ పై అధ్యాపకులకు ఆరు రోజులపాటు అవగాహన కార్యక్రమాన్ని సిటీ కళాశాల నిర్వహిస్తుండటం అభినందనీయమని అన్నారు. ప్రజా పాలనా విధానం గురించి ప్రాచీన కాలంలో కౌటిల్యుడు దార్శనిక దృష్టితో ఆలోచించాడని, ఆధునిక కాలంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం కేంద్రంగా ప్రజా పాలన జరగాలని విశ్లేషించాడని అన్నారు. పబ్లిక్ పాలసీ కోర్సును మరింత నిర్మాణాత్మకంగా అభివృద్ధి పరుచుకోవాలని విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి అధ్యాపకులు నిరంతరం విద్యా విషయక చర్చలు జరపాలని, ఒక కోర్సు ఎందుకు చదవాలి? కోర్సు వల్ల ప్రయోజనం ఏమిటి




అన్న విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆచార్య పార్థ సారథి మాట్లాడుతూ సివిల్ సర్వీస్ పరీక్షలో విద్యార్థులు ఎక్కువ మంది పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ని ఐచ్ఛిక అంశంగా ఎంపిక చేసుకుంటున్నారని తెలిపారు. జమ్మూ, కేరళ, కర్ణాటక తదితర సెంట్రల్ యూనివర్సిటీలలో పబ్లిక్ పాలసీని కోర్సుగా ప్రవేశ పెట్టారని. సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా పబ్లిక్ పాలసీ, పబ్లిక్ మేనేజ్ మెంట్ లాంటి కొత్త కోర్సులను విశ్వవిద్యాలయాల్లో ప్రారంభించటం ఎంతో విశేషంగా భావించవచ్చని అభిప్రాయపడ్డారు. పబ్లిక్ పాలసీ గవర్నెన్స్ కోర్సును ప్రయోగాత్మకంగా సిటీ కళాశాలతో పాటు మరికొన్ని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ప్రవేశపెట్టడం గొప్ప విషయమని అన్నారు. ఈ కొత్త కోర్సు తీరు తెన్నులు గురించి, బోధనా పద్ధతుల గురించి అధ్యాపకులకు తొలిసారిగా శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న సిటీ కళాశాల ప్రిన్సిపల్ బాల భాస్కర్, కన్వీనర్ డా.శంకర్ కుమార్ లను ఆయన అభినందించారు.. అభ్యసన పద్ధతుల గురించి విద్యార్థులకు కూడా శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయా లని పార్థసారథి సూచించారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాలభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల అభిరుచి, మార్కెట్ అవసరాలను అనుసరించి సమకాలీన సామా జిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పాఠ్యప్రణాళికల ను రూపొం దించుకోవాల్సిన అవసరముందని అన్నారు. ఈ అవసరాన్ని గుర్తించి గత ఐదు సంవత్స రాల కాలంలో సిటీ కళాశాలలో మెరుగైన ఉద్యోగ, ఉపాధి కల్పించే 11 సరి కొత్త డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టామని, వాటికి విద్యార్థు లు, తల్లిదండ్రుల నుండి మంచి స్పందన ఉందని అన్నారు. అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించే అవకాశం కల్పించిన ఉన్నత విద్యామండలికి కృతజ్ఞతలు తెలిపారు. డా.విప్లవ దత్ శుక్లా, డా.యాదయ్య, డా.రవి కుమార్, డా.కృష్ణవేణి, డా.మల్లిక, డా.ఆది రమేశ్, డా.రవీంద్ర బాబు పాల్గొన్నారు.

# ఘనంగా దిడ్డి రాము జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని 26 వ వార్డు కౌన్సిలర్ దిడ్డి రాము జన్మదిన వేడుకలను పట్టణంలోని కృష్ణ కాలనీ చౌరస్తాలో ఆయన అభిమానులు సహచర కౌన్సిలర్లు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చౌరస్తాలో రాము జన్మదిన వేడుకలను స్థానిక కౌన్సిలర్ గాజుల భాస్కర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం దీక్షిత్ జన్మదిన వేడుకలను ఏర్పాటు చేయగా అభిమానుల మధ్య రాము కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై అభిమానంతో తన జన్మదిన వేడుకలను నిర్వహించి ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవా దాలు తెలుపుతు న్నానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిని రవి నియోజకవర్గం నాయకులు సజ్జు కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్ పాతకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




**కాంగ్రెస్ నేత చిన్నాల శ్రీకాంత్ జన్మదిన వేడుకలు**
కాంగ్రెస్ యువనేత యాదవ ముద్దుబిడ్డ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను ఆయన తెలిపారు.

# పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## .మేయర్ విజయలక్ష్మి

**అల్వాల్, ఆగస్టు 30( నినాదం న్యూస్)**
ప్రజలు పండుగలు ప్రశాంత వాతావరణంలో సుఖ శక్తులతో జరుపుకోవాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, రాజు జితేంద్రనాథ్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి అల్వాల్ కొత్తచెరువును పరిశీలించారు. అల్వాల్ చెరువు వద్ద ఉన్న మైదానం వద్ద వినాయక నిమజ్జనం నేపథ్యంలో ఏర్పాట్లపై పరిశిలించారు. వినాయక చవితి వచ్చేసరికి నిమజ్జనానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ వినాయక చవితి నిమజ్జనాన్ని సజావుగా శాంతియుతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి నిర్వహించిన వినాయక ఉత్సవాల సమీక్ష సమావేశంలో నిమజ్జనానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏర్పాటు రహదారుల నిర్మాణం భద్రతా అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





# సంతోషిమాత ఉద్యాపన పూజలో కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ లక్కోజి మురళీకృష్ణ కుటుంబ సభ్యులతో జై శ్రీ సంతోషిమాత ఉద్యాపన పూజలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు ఆ సరే ప్రత్యేక పూజలు నిర్వహిఒచారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు బి నారాయణ విశ్వకర్మ సలహాదారులు అనుభూజి సోమేశ్వరరావు విశ్వకర్మ అధ్యక్షులు సింహాద్రి జోగారావు సంతోష్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**డీజే లకు ఎలాంటి పర్మిషన్ లేదు**

**గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి**

**కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐ రాజారాం**

**కారేపల్లి, ఆగస్టు 30 (నినాదం న్యూస్)**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్బంగా గణేష్ మండపాల ఏర్పాటుకు, విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తీసుకోవాలని కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కారేపల్లి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాం మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మంటపాల అనుమతి కోసం ఉత్సవకమిటి మంటపాల అన్ని వివరాలతో పోలీసు వెబ్ సైట్ నందు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి అని సూచించారు. ఆన్లైన్ నందు వచ్చిన దరఖాస్తులను సీఐ, ఎస్సై పరిశీలించి అనుమతి నిమిత్తం ఏసీపీ కు పంపడం జరుగుతుందని అన్నారు. అట్టి దరఖాస్తును పరిశీలించి అన్నీ సక్రమంగా వున్నయెడల సంభందిత ఏసీపీ పర్మిషన్ మంజూరు చేస్తారు అని సూచించారు. ఒకవేళ సక్రమంగా లేనియడల దరఖాస్తు తిరస్కరించబడును అని అన్నారు. అనుమతి పత్రాన్ని గణేష్ మంటప నిర్వహణ కమిటీదారులు విదిగా మంటపాల్లో విగ్రహం దగ్గర విగ్రహ నిమజ్జనం అయ్యేంతవరకు అతికించవలెను అని తెలిపారు. పోలీసు వారు ఇట్టి పత్రాన్ని నిమాజ్జనం అయ్యేవరకు ప్రతిరోజూ చెక్ చేస్తారని



తెలియజేశారు. వినాయక మండపాల వద్ద డీజె లకు అనుమతి లేదని హెచ్చరించారు. మండపాల వద్ద ఎలాంటి సంఘటన జరిగిన కమిటీ సభ్యులు బాధ్యతని సూచించారు

**దరఖాస్తుదారులకు సూచన:**

గణేష్ మంటపలా నిర్వహణ కమిటీదారులు ఆన్లైన్ దరఖాస్తు ఫారంతో పాటు కింది పత్రాలను పోలీసు స్టేషన్ నందు సమర్పించాలి. విద్యుత్ శాఖ అనుమతి, హౌస్ ఓనర్ / రెసిడెంట్ / అసోసియేషన్, స్పీకర్స్ కోసం అనుమతి అప్లికేషన్.(డిజె లకు అనుమతి లేదు) పై నిబంధనలను వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

# గణేష్ ఉత్సవాలకు అవసరమైన సౌకర్యాలను కల్పించండి

**- బిజెపి శాఖ అధ్యక్షులు బిక్షపతి యాదవ్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (నినాదం న్యూస్)**




హిందూ పండగలలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఒక ప్రముఖమైన స్థానం ఉన్నదని వినాయక పండుగ వేడుకలు నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ నేతలు అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో ఆంగ్లేయుల పైన పోరాడడానికి వ్యూహ ప్రతి వ్యూహాలు రచించడానికి అందరూ ఒకచోట కలవడానికి ఉపయోగపడే విధంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకొని గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేవారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ తన కాపిటల్ సిటీ పూణేలో మొట్టమొదటిసారి బహిరంగ ప్రదేశంలో వినాయక ఉత్సవాన్ని నిర్వహించారు. ఆ తర్వాత స్వాతంత్ర సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ లాంటివారు ప్రజల్లోకి ఈ పండగను విరివిగా తీసుకెళ్లారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుండి పెద్దవారు అందరూ కూడా పాల్గొని ఈ వినాయక ఉత్సవాలలో రానున్న వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటుగా నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో ఉన్న చెరువులు కుంటల వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన లైటింగ్, క్రేన్ల ఏర్పాటు విగ్రహాల నిమజ్జనానికి వచ్చే సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నిమజ్జన గాట్ల వద్ద శానిటేషన్ సిబ్బందితో పాటుగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారిచే లైటింగ్ వంటివి వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజలు భక్తులు కూడా పర్యావరణ సమతుల్యాన్ని కాపాడే మట్టి విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారికి సహకరించాలని పోలీసు వారు కూడా వినాయక మండపాల ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు కలగకుండా చూడాలని నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ సందర్భంగా వివరించారు.

# అంబులెన్స్‌లో ప్రసవం..

**-తల్లి, బిడ్డ క్షేమం**

**గరిడేపల్లి ఆగస్టు 30(నినాదం):**

108 అంబులెన్స్ లో మహిళా ప్రసవించిన సంఘటన దురాజ్ పల్లి వద్ద చోటు చేసుకుంది. గరిడేపల్లి మండలం కుతుబ్షాపురం గ్రామానికి చెందిన మమతకు శుక్రవారం ఉదయం పురిటి నొప్పులు రావటంతో కుటుంబ సభ్యులు 108 కి ఫోన్ చేశారు. 108 సిబ్బంది అంబులెన్స్ తో మమత ఇంటికి చేరుకుని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ అవ్వగా డాక్టర్ సూచనలతో ఈఎంటి నాగేశ్వరావు, పైలెట్ రషీద్ డెలివరీ చేశారు. ప్రసవం అనంతరం వారిని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డ క్షేమం గా ఉన్నారు. కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా శ్రీ లక్ష్మి సుదర్శన యాగం



**అల్వాల్, ఆగస్టు 30 (నినాదం న్యూస్):**

శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీలక్ష్మి సుదర్శన మహా యజ్ఞ ము నిర్వహించారు. లోక కళ్యాణం కోసం ,ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని స్వామివారి ఆశీస్సులు ఉంటాయని తెలియపరిచారు. రెండవ రోజు కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ యాగం శనివారం వరకు కొనసాగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు. ఆలయ వంశపారంపర్య చైర్మన్ శ్రీ రాజా సంజయ్ గోపాల్ సైచర్ కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం ఆదేశానుసారం నిర్వహించిన ఈ మహా కృతవును యజ్ఞకులు విజయసారథి చేతుల మీదుగా కొనసాగింది. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక అర్చకులు రఘు పంతులు ,శ్రీనివాస్ పంతులు, వంశీ పంతులు సంఘ సేవకులు ,ఆలయ అభివృద్ధి సభ్యులు వెంకటరామిరెడ్డి శివరామకృష్ణ ,సురేందర్ రెడ్డి, రామచంద్ర రావు ఆలయ సిబ్బంది సురేందర్ ,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు .యాగంలో పాల్గొన్న వారికి అన్న ప్రసాద వితరణ జరిగింది.

# ఆలయంలో ఖాళీఅయిన కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం

## స్థానికేతరులకు కేటాయించే పనిలో ఉద్యోగులు ? స్థానిక యువతకే ఇవ్వాలని డిమాండ్

**భీమదేవరపల్లి ఆగస్టు 30(నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఆఫీసులో పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు ఖాళీ ఏర్పడింది. ఇటీవల కంప్యూటర్ ఆపరేటర్ రాజీనామా చేయడంతో ఆ పోస్ట్ ప్రస్తుతం ఖాళీగా ఉంది. ఖాళీగా ఉన్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్ట్ స్థానికులచే కేటాయించాలని వినతులు వస్తున్నాయి. కానీ ఈ ఉద్యోగాన్ని ఓ నాయకుడి కూతురికి గుట్టు చప్పుడు కాకుండా కట్టబెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కంప్యూటర్ ఆపరేటర్ నియామకం కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖకు లేఖ రాసినట్లు ఆలయ ఈవో పి.కిషన్ రావు తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్ట్ భర్తీ చేయాలని ఆదేశాలు అందిన వెంటనే నియామకం చేపడతామని ఈఓ అన్నారు. నియామకం ఎలా చేయాలని దేవాదాయ శాఖ నిర్ణయం మేరకే ఉంటుందని ఆయన చెప్పారు. అవుట్ సోర్సింగ్ ఏజెన్సి ద్వారా కేటాయింపు జరిగే అవకాశం ఉందని సూచనప్రాయంగా వెల్లడించారు. గతంలో మాదిరే స్థానికులను తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు. కాగా హుస్నాబాద్ కు చెందిన ఓ మహిళ కు ఈ ఉద్యోగాన్ని కేటాయించేందుకు మంత్రి స్థాయిలో తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం మేరకు తెలుస్తో ంది. ఎలాంటి పైరవీలు లేకుండా స్థానిక యువత నుండి దరఖాస్తులు స్వీకరించి ఈ ఉద్యోగానికి ఎంపిక చేయాలని స్థానికులు కోరుతున్నారు.



# విద్యార్థి సంఘం నాయకులకు పరామర్శ



**బెల్లంపల్లి ఆగస్టు 30 (నినాదం న్యూస్):**
ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ఆజాద్ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్,నాయకులు సిద్దేశ్వర్ లను జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ,తెలంగాణ జెఏసి నాయకులు శుక్రవారం పరామర్శించి వారికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బిసి గణన చేపట్టాలని,అదేవిధంగా 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తమ నాయకులను అరెస్టు చేసి పోలీసులు రహస్య ప్రాంతానికి తరలించి వారిని నిర్బంధించారని,ఆ నిర్బంధాన్ని కూడా లెక్కచేయకుండా బిసి ల డిమాండ్లకై తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్న తరుణంలో తన ఆరోగ్యం సహకరించకపోవడంతో వెంటనే వారిని గాంధీ హాస్పిటల్ కి తరలించారని,నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో వారికి ఏదైనా జరిగితే పూర్తిబాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు.అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం బిసి ల కోసం అమలు చేస్తానన్న హామీలు పక్కనపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి ల హక్కులను అమలు చేయడం మరిచిపోయి ప్రజాపాలన పేరుతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే బిసి రిజర్వేషన్ లు కల్పించి కులగణను చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో బిసిలంతా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఇసుక సరఫరా చేయాలని కలెక్టర్‌కు వినతి



**బెల్లంపల్లి ఆగస్టు 30 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలో గత రెండు నెలలుగా ఇసుక రవాణా లేక భవన నిర్మాణ రంగాల కార్మికులు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ఇసుక సరఫరా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను స్థానిక భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘాల నాయకులు కోరారు.తమ డిమాండ్లు పరిషరించాలని కోరుతు శుక్రవారం పట్టణంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘాల నాయకులు కార్మికులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడు వెల్లడించారు. బెల్లంపల్లిలో గత రెండు నెలలుగా ఇసుక సరఫరా కావడం లేదని,ఇండ్ల నిర్మాణం చేసుకునే వారు,తాము ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్నప్పటికి గత 2నెలలుగా మైనింగ్ అధికారులు ఇసుక ఇవ్వడం లేదని తెలిపారు.దీంతో మండలంలో పట్టణంలో భవనాల నిర్మాణ పనులు జరుగక దాదాపు 2వేల మంది మేస్త్రీలు,లేబర్ లు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల కుటుంబాల రోడ్డున పడే పరిస్థితులు నెలకు ఉన్నాయని తమ కుటుంబాలను దుర్భర పరిస్థితులు నుండి రక్షించడానికి తక్షణమే ఇసుక సరఫరా సదుపాయం కల్పించి తమ జీవనోపాధికి తోడ్పడాలని కలెక్టర్ ను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సకాలంలో ఇసుక రవాణా సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో బెల్లంపల్లి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు తాడిశెట్టి రాంకుమార్,ఎంగల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీలు అమలు చేయాలి




**బెల్లంపల్లి ఆగస్టు 30 (నినాదం న్యూస్):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఎంసిపిఐ(యు)పార్టీ నాయకులు శుక్రవారం బెల్లంపల్లి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి 9నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలు మాత్రం నెరవేర్చడం లేదని అన్నారు.ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న ఓడ దిగాక పోరా బోడి మల్లన్న అనే చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల నోట్లో బెల్లం పెట్టి కంట్లో కారం చల్లుతుందని అన్నారు. వృద్ధులకు 4వేలు, వికలాంగులకు 6వేలు, 500రూపాయలకే గ్యాస్ అన్న ప్రభుత్వం ఇప్పటికీ వరకు కూడా తమ హామీలు అమలు చేయక పోవడం సిగ్గుచేటు అని అన్నారు.ఇక రేషన్ కార్డుల మాటకు వస్తే ఇదిగో పులి అదిగో తోక అన్నట్టుగా వ్యవహరిస్తుందని,రేపు మాపు అని కాలయాపన చేస్తు ప్రజలను మభ్య పెడుతుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో ఎంసిపిఐ (యు)ఆధ్వర్యంలో ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు,ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్ తదితరులు ఉన్నారు.

# 31న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటన



**మంచిర్యాల టౌన్ ఆగస్టు 30 (నినాదం న్యూస్ ):** ఈ నెల 31న జిల్లాకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రానున్నారని ఉపముఖ్యమంత్రి పర్సనల్ సెక్రెటరీ టి. భాస్కరశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31న మధ్యాహ్నం 3గంటల10 నిమిషాలకు జిల్లాలోని చెన్నూర్ లో ఏర్పాటు చేసిన 11 మెగావాట్ల సోలార్ ప్లాంట్ (హైబ్రిడ్ మోడ్)ను రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి., శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఆవిష్కరిస్తారని, సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ఎన్.టి.పి.పి.ని సందర్శించి ఫ్లోటింగ్ సోలార్, అడ్మిన్ బ్లాక్, కంట్రోల్ రూమ్, సి.ఓ.2. మెథనాల్ ప్లాంట్, థర్మల్ ప్లాంట్ కొరకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలిస్తారని తెలిపారు.

# చిన్నపాపతో కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ భరద్వాజ్ సుకేశిని



**బెల్లంపల్లి ఆగస్టు 30 (నినాదం న్యూస్):**
నేటి ఆధునిక యుగంలో ఎన్నో రంగాల్లో రాణిస్తున్న మహిళలు రాజకీయాల్లో కూడా తమదైన శైలితో ముందుకు సాగుతున్నారు.తమ ఇంటి బాధ్యతలు ఒక ప్రక్క,మరో పక్క రాజకీయ ప్రపంచంలోను తమదైన శైలిలో తమ తమ పాత్రలను చక్కగా పోషిస్తున్నారు.అందుకు నిదర్శనమే మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో చోటు చేసుకుంది.సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి శుక్రవారం ఓ మహిళా కౌన్సిలర్ తన చంటిపాపతో ఆమె హాజరయ్యారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 30వ వార్డుకు చెందిన మహిళా కౌన్సిలర్ భరద్వాజ్ సుకేశిని అనే మహిళ కౌన్సిలర్ తన ఏడాదిన్నర వయస్సు కలిగిన పసిపాపతో కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమెను వివరణ కోరగా వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్న కారణంగా ప్రజల సమస్యలను పాలకవర్గానికి, జిల్లా స్థాయి అధికారులకు తెలియజేయాలని,కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నలు లేవనెత్తడానికి వచ్చానని తెలిపారు.దాదాపు సమావేశం 4గంటల పాటు ఏకధాటిగా జరిగినప్పటికీ పాప ఏడుస్తున్న సమయంలోను ఆమె తన తల్లి ప్రేమను పంచుతు పాలిస్తు పాపను బుజ్జగిస్తు కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.దీంతో తన అమ్మతనాన్ని,బాధ్యతను విస్మరించకుండా సమావేశంలో ఆమె పాల్గొనడంతో పలువురు అధికారులు,కౌన్సిలర్లు ఆమెను అభినందించారు.

# గన్నేరువరం నుంచి బేగంపేట వరకు

**-రూ.32 కోట్లతో డబుల్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు షురూ**

**-గన్నేరువరంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన**

**-భారీగా తరలివచ్చిన స్థానిక ప్రజలు**



**కరీంనగర్ ఆగస్టు 30 నినాదం న్యూస్ :** గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. గన్నేరువరం నుండి మైలారం, ఖాసింపేట్, వడ్లూరు నుండి బేగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు షురు అయ్యాయి. రూ.32 కోట్ల వ్యయంతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి శంకుస్థాపన చేశారు. తొలుత బండి సంజయ్ ఈరోజు సాయంత్రం గుండ్లపల్లి చౌరస్తా వద్దకు రాగానే స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన కార్యకర్తలతో ఎదురేగి స్వాగతం పలికారు. ఇద్దరూ కలిసి గన్నేరువరం చేరుకోగానే స్థానిక ప్రజలు గజమాలతో ఇరువురిని సత్కరించారు. అదే సమయంలో బీజేపీ కార్యకర్తలు, స్థానికులు సంజయ్ పై పూల వర్షం కురిపించారు. బండి సంజయ్ రాకను స్వాగతిస్తూ పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతోపాటు ఆయన రాగానే బాణాసంచా పేల్చి సంబురాలు చేసుకున్నారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ఓపెన్ టాప్ జీప్ పై ఎక్కిన బండి సంజయ్, కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలకు అభివాదం చేస్తూ దాదాపు కిలోమీటర్ మేరకు ముందుకు సాగారు. అనంతరం గన్నేరువరం పోలీస్ స్టేషన్ వద్ద గన్నేరువరం నుండి బేగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. భారీగా తరలివచ్చిన స్థానిక ప్రజలు బండి సంజయ్ తో సెల్ఫీ దిగేందుకు పోటీ పడ్డారు. అందరికీ అభివాదం చేస్తూ, సెల్ఫీలు దిగుతూ బండి సంజయ్ ముందుకుసాగారు.